శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం



**మనుబోలు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మదమనూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఆ గ్రామ సొసైటీ అధ్యక్షులు మారంరెడ్డి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఆ గ్రామ వైసిపి నాయకులు కొండూరు రామచంద్రారెడ్డి, కొండూరు జనార్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రి కాకాణి పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి కరపత్రాలు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 2 కోట్ల 2 లక్షల రూపాయలతో పూర్తి చేసిన సిమెంటు రోడ్లు, 73 లక్షలతో పూర్తి చేసిన డ్రైనేజి కాలువలు, 12.50 లక్షలతో పూర్తి చేసిన ఆరోగ్య కేంద్రం(వైస్సాఆర్ హెల్త్ క్లినిక్) లకు ప్రారంభోత్సవం చేసినట్లు మంత్రి వివరించారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు శిలాఫలకాలు, జీవోలకు పరిమితమైందని గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. ఇందుకు భిన్నంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శిలాఫకానికి పరిమితం కాకుండా ప్రతి పనిని చిత్తశుద్ధితో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మా ప్రభుత్వంలో దివ్యాంగుడు వున్న రెండో పెన్షన్ మంజూరు చేశామన్నారు. చంద్రబాబు హయాంలో ఇంట్లో ఒక వికలాంగుడు వుంటే మరో పెన్షన్ వచ్చేది కాదని విమర్శించారు. మా ప్రభుత్వంలో వైఎస్ఆర్ చేయూత, జగనన్న తోడు, అమ్మఒడి వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి అర్హత వున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. వైసిపి నాయకులు మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి, కొండూరు రామచంద్రారెడ్డి, కొండూరు జనార్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో మంత్రికి ఘనస్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాటి జానకమ్మ, వైసిపి నాయకులు అన్నంరెడ్డి వరదారెడ్డి, అన్నంరెడ్డి భాస్కర్‌రెడ్డి, పసుపులేటి రవి, హరినాథ్, ఎస్.కె.సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొలనుకుదురులో ఘనంగా గంధమహోత్సవం

**మనుబోలు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** కొలనుకుదురు గ్రామంలో గురువారం రాత్రి శ్రీశ్రీశ్రీ ఖాదరవల్లి గంధమహోత్సవం(ఉరుసు) ఘనంగా నిర్వహించారు. ముస్లిం పెద్దలు కమిటీగా ఏర్పడి ఖాదరవల్లి గంధమహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం విశేషం. ముస్లిం ప్రాంతంలో వున్న జెండా చెట్టుకి పెద్దఎత్తున విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబు చేశారు. గుర్రాలపైన గంధాన్ని ఊరంతా ఊరేగించారు. తప్పెట్లు, తాళాలు, మేళతాళాలు, బాణాసంచా శబ్దాలతో డిజే సందడి మధ్య ఊరేగింపు జరిగింది. గురువారం రాత్రి 11 గంటల నుండి శుక్రవారం తెల్లవారుజాము వరకు ఊరంతా గంధమహోత్సవం సందడి నెలకొంది. గ్రామ ముస్లిం పెద్దలు షేక్ మేరాస సాహెబ్, షేక్ ఖాసీం సాహెబ్, షేక్ సందాని బాష, షేక్ మహబూబ్‌బాషాలు ఖాదరవల్లి గంధ మహోత్సవాన్ని నిర్వహించారు

# పరీక్షా కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలను కల్పించండి



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** జిల్లాలో ఈ నెల 20 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలపై సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి మార్చి 7వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు, ఈ నెల 26 నుంచి మార్చి 7వ తేదీ వరకు ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఆర్‌వో తెలిపారు. జిల్లాలో 23150 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని, పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించాలని ఆమె అధికారులకు సూచించారు. ప్రధానంగా విద్యుత్, పోలీసు, ప్రజా రవాణా, మున్సిపల్, వైద్యారోగ్య శాఖ అధికారులు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించి పరీక్షలు సజావుగా జరిగేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో ఆర్ఐఒ వరప్రసాద్, నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంకమ్మతల్లి గుడి పున:నిర్మాణంలో భాగస్వాములైనవారందరూ అదృష్టవంతులే



**కందుకూరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త** ప్రసిద్ధి చెందిన కందుకూరులోని శ్రీ అంకమ్మతల్లి దేవాలయ పున:నిర్మాణ పనుల్లో భాగస్వాములైన వారందరూ అదృష్టవంతులేనని దేవాదాయశాఖ అదనపు కమీషనర్ ఆజాద్ అన్నారు.శుక్రవారం గుడి నిర్మాణ పనులు పరిశీలించారు.శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డితో కలిసి అమ్మవారి గుడిలో పూజలు నిర్వహించారు.తదనంతరం నిర్మాణ పనుల్లో పాలువంచుకుంటున్న సభ్యులు,ప్రజలు,పెద్దల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి దేవాలయ చరిత్రను కమీషనర్‌కు తెలియజేశారు.ప్రజలే విరాళలు ఇచ్చి గుడి నిర్మాణ పనులకు భాగస్వాములైయ్యారని వివరించారు.ఈ సందర్భంగా కమీషనర్ ఆజాద్‌మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి ఒక్కరిపై అమ్మవారి ఆశీర్వచనాలు ఉంటాయని వెల్లడించారు.దేవాలయం ప్రాంతంలో భవిష్యత్తులో గుడికి ఆదాయం వచ్చేవిధంగా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.ఇందుకు రెండు రకాల షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించేందుకు పూనుకుంటున్నట్లు వెల్లడించారు.తద్వారా ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అవుతుందని చెప్పారు. ఎమ్మెల్యేతో పాటు అభివృద్ధి కమిటీ సభ్యులు వసంతరావు, తల్లపునేని వెంకటేశ్వర్లు,కొడాలి కోటేశ్వరరావు, ఆవులమాధవరావు, శ్రీనివాసరావు,దివి లింగయ్యానాయుడు,పిడికిటి వెంకటేశ్వర్లు,మాదాల మాల్యాద్రి, మురళీ మోహనరావు, చక్కా కేశవరావు, చీదళ్ల వేణుగోపాల్‌రావు తదితరులు ఉన్నారు.

## వైభవంగా సూర్యప్రభవాహనం



**బుచ్చి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి సూర్యప్రభవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్దఎత్తున పాల్గోని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా తన్నీరు లక్ష్మీప్రసాదరావు, రూపకళ ,కుటుంబసభ్యులు వ్యవహారించారు.కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.

## ఇందుపూరు వ్యవసాయ క్షేత్రంలో శాస్త్రవేత్తలు



**అల్లూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని అన్నదాత సీడ్స్ అధినేత శ్రీనివాసులు వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక (డాట్ సెంటర్) కేంద్రం ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రీడర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయానికి తొలి ప్రాముఖ్యత చాలా ముఖ్యమని ఎరువులు, పురుగు మందులు అధిక మోతాదులో వాడరాదని తెలిపారు. రైతులు వ్యవసాయంలో అనేక మెళుకువలు పాటించాలని తద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే అవకాశం వుందన్నారు. వరిపై సోకే తెగుళ్లను ఎప్పటికప్పుడు గమనించి పురుగు మందులు పిచికారి చేయాలని కోరారు. కొంతమంది రైతులు అవగాహన లేకుండా అధిక మోతాదులో పురుగు మందులు వాడటం వల్ల తీవ్రంగా నష్టపోయే అవకాశం వుందని రైతులకు తెలియజేశారు. అన్నదాత సీడ్స్ అధినేత శ్రీనివాసులు శాస్త్రవేత్తల సహకారంలో సుమారు 16 రకాల వరి పంటలను వేసి నూతన వరవడికి శ్రీకారం చుట్టి అందరికి ఆదర్శంగా నిలిచి ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గుచూపుతున్నందుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎడి రమణయ్య, డాట్ సెంటర్ కోఆర్డినేటర్ ఓబయ్య, సురేఖ, రైతులు రవీంద్రరెడ్డి, మిలిటరీ శ్రీనివాసులురెడ్డి, చుట్టుపక్కల ప్రాంతాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గండారపమ్మ గ్రామోత్సవం





**చేజర్ల ,ఫిబ్రవరి17ప్రభాతవార్త:** చేజర్ల గ్రామదేవత గండారపమ్మ గ్రామోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. గండారపమ్మ ఆలయం పునర్నిర్మాణం జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా మూడురోజుల నుంచి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉదయం పూజలు, పుణ్యాహవచనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గండారపమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. భాజాభజంత్రీలు, తప్పెట్లు, బాణాసంచాల మోతల మధ్య వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం జరిగింది. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఉత్సవాల్లో పాల్గొన్నారు. సాయంత్రం గ్రామస్తులంతా కలిసి బుట్టల్లో పొంగళ్ళసామాగ్రిని తీసుకెళ్ళి ఆలయ ప్రాంగణంలో పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. గ్రామస్తులంతా కలసి వైభవంగా కార్యక్రమాలను నిర్వహించారు.

## టిడ్కో గృహాల లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయించండి



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** టిడ్కో గృహాలకు సంబంధించిన లబ్దిదారులకు త్వరితగతిన రుణ సదుపాయం కల్పించేందుకు కృషి చేయాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర మెప్మా సిబ్బందికి ఆదేశించారు. నెల్లూరు నగరంలోని జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి కార్యాలయంలో మెప్మా సిబ్బందితో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర మాట్లాడుతూ టిడ్కో మరియు జగనన్న కాలనీ గృహాల రుణాల మంజూరులో జాప్యం లేకుండా బ్యాంకు అధికారులతో చర్చించి రుణ సదుపాయం కల్పించాలని అన్నారు. బ్యాంకు మేనేజర్ల సమన్వయంతో త్వరితగతిన లోన్ మంజూరు చేయించాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న వివిధ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు ఏ మేరకు అందుతున్నాయనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.

## నెల్లూరు సఖిలో న్యాయ విజ్ఞాన సదస్సు



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీనివాసులు నాయక్ ఆధ్వర్యంలో నెల్లూరు సఖి వన్‌స్టాప్ సెంటర్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీనివాసులు నాయక్ మాట్లాడుతూ న్యాయ సహాయం భారతదేశంలో వ్యక్తుల మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టడమే కాక అధిక శ్రమ, ఖర్చులతో కూడిన పని అని, సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరన్నారు. పేదరికంగాను, సామాజికంగాను, ఆర్థికంగానూ వెనుకబాటుతనం, నిరక్షరాస్యత తదితర కారణాలతో పౌరునికి న్యాయ పాలన అందుబాటులో లేదన్నారు. అయితే 39 అ రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికలతో ప్రజలకు ముఖ్యంగా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు, నిరక్షరాస్యులకు, అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయం అందజేయాలన్నారు. ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవాధికార సంస్థ చట్టాన్ని రూపొందించి దేశ వ్యాప్తంగా న్యాయ సేవాధికార సంస్థలను ఏర్పాటు చేసి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు, మహిళలకు అందజేయాలని సంకల్పించిందని తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో మహిళలపై అత్యాచారాలకు గురైన వారికి వైద్య, న్యాయ, మానసిక పరమైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఏర్పాటైనదే వన్‌స్టాప్ సెంటర్ అన్నారు. అలాగే 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలపై జరుగు అరాచకాలు కుల, మత విచక్షణ లైంగిక వేధింపులు, వివాహితులపై జరిగే వేధింపులు బాలల యొక్క రక్షణ కొరకు ఏర్పాటు చేయడమైనది. గృహ హింస చట్టం కింద సంబంధిత బాధితులకు డివి యాక్ట్ కౌన్సిలర్స్ ద్వారా ఉచితంగా కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. అలాగే మీకు గాని ఎవరికైనా సమస్యలు ఉంటే మా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చునని, మేము తగిన సలహాలు, సూచనలు అందజేస్తామని తెలిపారు. అలాగే మీ కేసులకకు సంబంధించి అవసరమైతే లాయర్‌ను ఉచితంగా ఏర్పాటు చేస్తామని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖి అడ్మినిస్ట్రేటర్ షేక్ షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులతోనే అభివృద్ధి



**నెల్లూరు ఫిబ్రవరి 17, ప్రభాతవార్త-వైద్యం** నేడు వైసీపీ ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర పరిపాలన సాగిస్తున్నాడంటే అది కేంద్రం అందిస్తోన్న నిధులతోనే సాధ్యం అవుతోందని, అందులో ఎలాంటి అతిశయోక్తి లేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా.దినకర్ విమర్శించారు. కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై యువతను జాగృతం చేసే క్రమంలో భాగంగా లంకా.దినకర్ నగరానికి విచ్చేశారు. శుక్రవారం నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయంతోనే ఏపీలో ప్రజలకి సంక్షేమ పథకాలు, నిధులు అందుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రజలకి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించేందుకు జగన్ లక్షల వేల కోట్లు చేసి ఉన్నారని మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో ప్రజా అభ్యున్నతిని పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ప్రతిపక్షం కూడా ప్రజల అభివృద్ధి గురించి పట్టించుకోకుండా తన రాజకీయ లబ్ధికోసం పూర్తిగా ప్రజల సంక్షేమం అనే దానిని వదిలేశారని రాష్ట్రాన్ని గందరగోళంలోకి నట్టేయడమే కాకుండా, ప్రజలను సైతం గందరగోళ పరిస్థితుల్లోకి నెట్టేస్తున్నారని వివరించారు. ప్రతిపక్షం ప్రజల సెంటిమెంట్‌తో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోందని చెప్పారు. విశాఖపట్నంలోని రుషి కొండని ఎలాగైతే డిప్ప కటింగ్‌లాగా తవ్వేశారో, అదేవిధంగా జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలోని ప్రజాధనాన్ని, కేంద్ర నిధులను గుండు కొట్టినట్లు నున్నగా దోచేశాడని లంకా వెల్లడించారు. గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకంలో పేదలకు కరోనా సమయంలో అ తరువాత కూడా బియ్యం అందిస్తోందని, జగన్ డోర్ డెలివరీ అని వైసీపీ రంగులు వేసుకుని ఆ బియ్యాన్ని తామే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో 2కోట్ల 67లక్షల మందికి బియ్యాన్ని కేంద్రం అందిస్తోందని తెలిపారు. నెల్లూరు పార్లమెంటు పరిధి 2లక్షల 27వేల 947 కుటుంబాలకు గాను 6లక్షల 35వేల 413మందికి ఉచిత బియ్యాన్ని అందించడం జరుగుతోందన్నారు. దాని ఖర్చు ఏడాదికి లక్షా 25వేల కోట్లును కేంద్రం ఖర్చు చేస్తోందన్నారు. కోటి 25లక్షల ఇళ్ళను పేదలకు మంజూరు చేసిందని, అయితే ఇప్పటికే దేశవ్యాప్తంగా 60 శాతం ఇళ్ళను పూర్తి చేసి పేదలకు అందించిందని, ఏపీకి 25లక్షల ఇళ్ళను మంజూరు అయ్యాయని, ఇప్పటి వరకు 30శాతం పూర్తి కాలేదని, పూర్తి అయిన ఇళ్ళను కూడా ఇప్పటి పేదలకు అందించన దాఖలాలు లేవని దుయ్యబట్టారు. కనీసం గ్రామాల్లో కూడా 20శాతం ఇళ్ళను కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయలేదని వెల్లడించారు. అట్టహాసంగా జగనన్న కాలనీలు పూర్తి చేశామని ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకే పరిమితం అయిందన్నారు. నెల్లూరు నగరంలోనే పూరైయిన గృహాలు ఉంటే వాటికి లబ్ధిదారులకు అందించలేదని ఎందుకు రాజకీయ క్రీడలు ఆడుతున్నారన్నారు. జలజీవన్ మిషన్ పథకాన్ని 2019న గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఇవ్వాలని మోదీ ప్రవేశపెట్టారు. రాష్ట్రానికి రూ.24వేల కోట్లను కేంద్రం నుంచి బడ్జెట్ కేటాయింపు ద్వారా కేటాయించడం జరిగిందని, రాష్ట్రం ఇప్పటి వరకు కనీసం 1500 కోట్లను మాత్రమే ఖర్చు చేసిందని, పూర్తిస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో మంచి నీటి కుళాయిలను ఇవ్వలేదని అర్థం చేసుకోవచ్చని దినకర్ అన్నారు. అధికారికంగా జగన్ 80శాతం పూర్తి అయిందని ప్రకటించడం రాష్ట్ర ప్రజలని, కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఈ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. ప్రైవేటు లేవుట్లకి కుళాయి కనెక్షన్లు ఇచ్చి వాటిని లెక్కల్లో చూపించుకున్నట్లున్నారని ధ్వజమెత్తారు. కూడు, గూడు, తాగే మంచినీరు వరకు విపరీతమైన అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. వెలుగొండ ప్రాజెక్టుతో కడప, ప్రకాశం, మైదుకూరు ప్రాంతాల వారికి తదితర పాంత్రాలకు తాగునీరు, సాగునీరు అందిచేందుకు కేంద్ర గతంలోనే పూర్తిస్థాయిలో నిధులను అందించిందని, దానిని ఎప్పుడు పూర్తి చేశారని కేంద్రం ప్రశ్నిస్తే గత మూడున్నరేళ్ళ నుంచి రెండు, మూడు నెలల్లో పూర్తి చేస్తామని చెపుతున్నారే తప్ప లిఖిత పూర్వకంగా శ్వేతపత్రాన్ని ఇచ్చే దమ్ము లేని జగన్ అని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు జాతీయ కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి.సురేష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి.ఆంజనేయరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాకు.విజయలక్ష్మి, జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్, నెల్లూరు జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షుడు దాసరి.ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ముస్లీం మైనారిటీలతో కలిసి నిరసన



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ముస్లీం మైనారిటీల నిరసన గొంతుక పేరిట కార్యక్రమం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నిర్వహించారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని ముస్లీంల సమస్యలు పరిష్కరించాలని, ముస్లీంలతో కలిసి నూతన కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కోటంరెడ్డి బైఠాయించారు. బారాషహీద్ దర్గాలో మసీదు నిర్మాణం, దర్గాలో అభివృద్ధి నిధులు, షాదీమంజిల్, మైనారిటీ గురుకుల పాఠశాల తదితర సమస్యలపై ముస్లీం సోదరులతో గళమెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా గురుకుల పాఠశాల అంశాన్ని పట్టించుకోలేదన్నారు. రూ.2 కోట్లు పెడితే పూర్తవుతుందని అనేకసార్లు అధికారులను బతిమిలాడామని వివరించారు. డబ్బులు లేవని చెప్పే అధికారులు నగర నడిబొడ్డున రూ.2.5 కోట్లు పెట్టి కమిషనర్ ఇల్లు కడుతారా, ఇదెక్కడి న్యాయం, షాదీమంజిల్ పనుల కోసం అనేకసార్లు అడిగాను, దానిని విడుదల చేయలేదని తెలిపారు. బారాషహీద్ దర్గా అభివృద్ధికి గత ప్రభుత్వం నిధులు ఇచ్చింది. ఆ నిధులు ఆగిపోయాయి. దీంతో అధికారుల చుట్టూ తిరిగి కోటిన్నర పెట్టించి ఈద్గా, ఆర్చి కట్టించానని తెలిపారు. బారాషహీద్ దర్గా అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో కలిసి మాట్లాడానన్నారు. మసీదుకు, దర్గా అభివృద్ధికి రూ.15 కోట్లు అడిగానని చెప్పారు. ముఖ్యమంత్రి రూ. 15 కోట్లు విడుదల చేస్తూ సీఎం సంతకం పెట్టి జీవో ఇచ్చారు. ముస్లీం మత పెద్దలతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందని కూడా గుర్తు చేశారు. అయితే ఫైనాన్షియల్ క్లియరెన్స్ కాలేదు. నగదు విడుదల చేయలేదు. జీవోను చిత్తు కాగితంలా మార్చేశారని ఆరోపించారు. ఇది అన్యాయమని వాచ్‌మెన్, అటెండర్, బంట్రోతు తిరిగినట్లు అమరావతి చుట్టూ తిరిగానని ఈ సందరర్భంగా వివరించారు. సీఎంను కలిసే పరిస్థితే లేదని, అధికారులు పట్టించుకోలేదని, కలెక్టర్ కార్యాలయంలో ఈ సమస్యలపై అధికారులను నిలదీశానన్నారు. దీంతో జనవరి 2న సీఎం పిలిపించి మాట్లాడారని, 15 రోజుల్లో నిధులు విడుదల చేస్తానని సీఎం చెప్పారని, ఇప్పటికీ ఒక్క రూపాయి నిధులు విడుదల కాలేదన్నారు. ప్రశ్నించానని నా ఫోన్‌ను కూడా టాప్ చేసి ఎవరితో మాట్లాడుతున్నానో దొంగచాటుగా విన్నారన్నారు. 3 తరాలుగా వైఎస్ కుటుంబం కోసం పని చేశా. నన్ను అవమానించారు. అందుకే వైసీపీకి దూరంగా జరిగానని తెలిపారు. ప్రజా సమస్యల కోసం ప్రజాపక్షాన కోటంరెడ్డి గొంతు వినిపిస్తూనే ఉంటుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం కాళ్లరిగేలా ప్రభుత్వం చుట్టూ తిరిగాం, ఇక ప్రజలతో కలిసి ఉద్యమించక తప్పడంలేదన్నారు. నగర మేయర్ పొట్లూరి స్రవంతి, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ముస్లీంల మతపెద్దలు, నాయకులు,పాల్గొన్నారు.

## కార్ల అద్దాలు పగులగొట్టిన దుండగుడు



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని వింద్రా హోటల్ సమీపంలో వుంచిన నాలుగైదు కార్ల అద్దాలను గుర్తు తెలియని దుండగుడు ధ్వంసం చేశాడు. ఈ సంఘటన గురువారం రాత్రి జరిగింది. ఈ ప్రాంతంలో జరుగుతున్న వివాహానికి కొంతమంది పోలీసులు కార్లలో వచ్చారు. బంధువులు, పోలీసులు వింద్రా హోటల్ సమీపంలో పెట్టిన కార్ల అద్దాలు ధ్వంసం కావడంతో తీవ్ర సంచలనం సృష్టించింది. ధ్వంసమైన వాటిలో పోలీసులకు చెందిన రెండు, మూడు కార్లు వుండటం చెప్పుకోదగ్గ విశేషం.

## వేరుశెనగ పంటకు బీజం..చాలా ఏళ్లు తర్వాత వేరుశెనగ పంట వేసిన ఇద్దరు రైతులు



**మనుబోలు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** కుడితిపల్లిలో వేరుశెనగ పంటకు బీజం పడింది. మండలంలోని కొన్ని గ్రామాల్లో కొన్ని సంవత్సరాల క్రితం వేరుశెనగ పంట పండించిన జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి. ఈ ఏడాది కుడితిపల్లి రైతులు తెగించి ఈ పంటను వేయడం విశేషం. కుడితిపల్లికి చెందిన జి.మల్లికార్జున, జి.ప్రసాద్‌లు తమకున్న భూమిలో ప్రయోగాత్మకంగా వేరుశెనగ పంటను వేశారు. పొదలకూరు వెళ్లే రోడ్డులో అటుఇటు ఈ పంటను వేశారు. ఈ దారిన వెళ్లే పలువురు రైతులే ఆశ్చర్యంగా వేరుశెనగను పరిశీలించడం గమనార్హం. మండలంలో కండలేరు బండేపల్లి బ్రాంచి కాలువ కింద ఒక్క రబీ సేద్యమే సాగుతుంది. అక్కడక్కడ నిమ్మ తోటలు కనిపిస్తున్నాయి. పామాయిల్ అంతరించిపోయింది. కొన్ని చోట్ల మామిడి తోటలు వున్నాయి. వీరంపల్లి ప్రాంతంలో అక్కడక్కడ పత్తి సాగు ఈ మధ్య పుట్టుకొచ్చింది. అక్కడకక్కడ ఏటి గట్టున మిరప, వంగ, బెండ సాగు కొందరు రైతులు అదునులో సాగు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆక్వా సాగు చేసి అప్పులు పాలై కొందరు రైతులు పీకల లోతు అప్పుల పాలై కష్టాల్లో కూరుకుపోయారు. ఇప్పుడు ఇద్దరు రైతులు వేరుశెనగ పంటను పండించేందుకు మక్కువ చూపడం కొత్త పరిణామం. తిరుపతి జిల్లా కాళహస్తికి వెళ్లి రూగ్ సిక్స్ రకం వేరుశెనగ విత్తనాలరు తెచ్చి జనవరి 8వ తేదిన నాటారు. వేరుశెనగ పంట 105 రోజులలో చేతికి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో సింగిలర్లను ఇవ్వడంతో బిందు సేద్యం వల్ల వేరుశెనగ సాగుకు ఊతమిచ్చింది. ఎకరాకు 30 వేల రూపాయలు పెట్టుబడి ఖర్చు అవుతుందని రైతు మల్లికార్జున తెలిపారు. తమకున్న పొలం నేల వేరుశెనగకు అనువుగా వుంటుందని ఈ పంట వేసినట్లు వివరించారు. ఈ పంటను అందరూ కొత్తగా, ఆసక్తిగా గమనించడం విశేషం. ముత్తుకూరు మండలంలోని పలు గ్రామాలలో వేరుశెనగ పంట వందల ఎకరాల్లో సాగుచేస్తున్న సంగతి తెలిసిందే. అప్పుడు 40 సంవత్సరాల క్రితం మనుబోలు మండలంలోని కొన్ని గ్రామాల్లో విస్తారంగా వేరుశెనగ పంటను పండించిన విషయాన్ని రైతులు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. మరి అప్పుడు ఎందుకు వేరుశెనగ పంట వేశారు, ఇప్పుడు ఎందుకు ఈ పంట అదృశ్యమైంది అనేది రైతులను అడిగితే చెబుతారు. బాగా పండితే వచ్చే ఏడాది మరి కొంతమంది రైతులు వేరుశెనగ పంట వేసేందుకు ముందుకు వచ్చే అవకాశం వుందని వ్యవసాయాధికారులు తెలిపారు.

## ఎంఎస్ఆర్‌లో టెక్ మహేంద్ర క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఈ నెల 20న

### కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 20వ తేది బహుళజాతి సాఫ్ట్‌వేర్ కంపెనీ టెక్ మహేంద్ర క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి తెలిపారు. శుక్రవారం ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు మంచి వేతనంతో ఈ కంపెనీలో ఉద్యోగం కల్పించాలన్న సంకల్పంతో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నామన్నారు. తమ కళాశాల విద్యార్థులతో పాటు మరి ఏ ఇతర కళాశాలల విద్యార్థులైనా ఈ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో పాల్గొనవచ్చునన్నారు. 2019, 2020,2021,2022లలో డిగ్రీ పాసైన విద్యార్థులు ప్రస్తుతం ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌కు వచ్చే విద్యార్థులు రెజ్యూమ్, స్మార్ట్ ఫోన్ తీసుకురావాలన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగవకాశాలు పొందాలని కళాశాల కరస్పాండెంట్ రాజ్‌కుమార్‌చౌదరి తెలిపారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని ప్రతి కార్యకర్త పొందాలి



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** జనసేన పార్టీ జెండాను భుజాన మోస్తున్న కార్యకర్తల సంకల్పం, పట్టుదలను జనసేన పార్టీ విస్మరించదని, ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదును రెన్యువల్ చేసుకోవాలని జనసేన పార్టీ నేత యం.వి.సిద్దు తెలిపారు. శుక్రవారం కావలి పట్టణంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ నేత సిద్దు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జనసేన పార్టీ ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా వుంటుందన్నారు. ఈ నెల 28వ తేది లోపల సభ్యత్వ నమోదు రెన్యువల్‌తో పాటు కొత్తగా క్రియాశీలక సభ్యత్వాన్ని పొందాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనసేన పార్టీకి కార్యకర్తలే వెన్నుదన్నులన్నారు.క్రియాశీలకంగా వుండే కార్యకర్తల కృషి ఫలితంగానే పార్టీ బలంగా ప్రజల్లోకి వెళ్తుందన్నారు. గత రెండు సంవత్సరాలుగా లక్షల సంఖ్యలో జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదయ్యాయన్నారు. ఈ ఏడాది కూడా క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతంతో విజయవంతం చేయాలన్నారు. జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు,వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడం బాధ్యతగా భావించే జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ప్రమాద బీమా ప్రిమియం కడుతున్నారన్నారు. ఆయన వ్యక్తిగత సంపాదన నుంచి ప్రతి ఏట కోటి రూపాయలు క్రియాశీలక కార్యకర్తల భరోసా బీమా కోసం ఖర్చు పెడుతున్నారన్నారు. పార్టీ కార్యకర్తల కుటుంబాల భద్రత బాధ్యతగా తీసుకొని కోట్ల రూపాయలు పార్టీ కార్యకర్తల కోసం వెచ్చించే మహానాయకుడుగా పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ ప్రపంచంలోనే నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు మనోజ్, కిషోర్, మధు, మోహిత్, సురేష్, వంశీ, చిన్నా, కళ్యాణ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీచర్ల సమస్యలు పరిష్కరించండి



**వరికుంటపాడు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలంటు ఎ.పి.టి.ఎఫ్ రాష్ట్రశాఖ పిలుపుమేరకు శుక్రవారం వరికుంటపాడు తహసిల్‌దార్ కార్యాలయం ఎదుట ఎ.పి.టి.ఎప్ మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు డి.బాలకృష్ణ,ఎం.జిలాని ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.అనంతరం తహసిల్‌దారుకు మెమొరాండాన్ని అందించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం అక్రమంగ చేపట్టిన డిప్యుటేషన్లనురద్దుచేయాలని డి.ఎలు మంజూరుచేయడంతోపాటు ప్రతినెల ఒకటవతేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్‌చేశారు.అలాటే 12వ పి.ఆర్.సి కమిటిని ఏర్పాటుచేసి పి.ఆర్.సిని అమలుచేయాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లాకార్యదర్శి డి.మాల్యాద్రి,రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్.కె నిస్సార్‌అహమద్,ఎ.మాల్యాద్రి,ఎం.తిరుపతయ్య,మండలకార్యవర్గ సభ్యులు పి.మాల్యాద్రి,కె.నాగేశ్వరరావు,కె.మురళి,పి.రామకృష్ణ,సి.హెచ్ సుబ్బారావు,బి.ప్రభాకర్‌రావు కె.రమణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు



**వరికుంటపాడు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని శివాలయాలను సర్వాంగసుందరంగ తీర్చిదిద్దారు. మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో వెలసియున్న త్రిపురేశ్వరస్వామి ఆలయంలో ఆలయచైర్మన్ పెంద్యాల సూర్యనారాయణరాజు అమ్మాజి దంపతుల ఆధ్వర్యంలో శివరాత్రినాడు ప్రత్యేక అభిషేకాలు కళ్యానోత్సవం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.అలాగే రాత్రికి పార్వతి పరమేశ్వరులు నందివాహనంపై గ్రామోత్సవం నిర్వహించనున్నారు. 19వతేది ఎండ్లపందాలు,బండలాగుపోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.అలాగె వరికుంటపాడు శివాలయంలో ప్రత్యేకకార్యక్రమాలను ఏర్పాటుచేస్తున్నారు.కాంచెరువు గ్రామంలోగల కోటప్పకొండపై ప్రత్యేక అభిషేకాలు పూజాకార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## రెవెన్యూ సిబ్బందితో సమావేశం



**వింజమూరు ,ఫిబ్రవరి17ప్రభాతవార్త:** వింజమూరు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు అధ్యక్షతన భూ రీసర్వేపై రెవెన్యూ సిబ్బందితో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ సయ్యద్ హసీనా బేగం శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల విఆర్ఒలతో భూ రీసర్వే కు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. మండలంలోని నందిగుంట, ఎ.కిస్తీపురం, జనార్ధనపురం గ్రామాల్లో రీసర్వే ఎంతవరకు జరిగిందో సమీక్షించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా రీసర్వే ను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ షేక్ శిరాజ్ ,సర్వేయర్ ఖాదర్‌హుసేన్, విఆర్ఒలు పాల్గొన్నారు.

## ప్రవేటు ఉపాధ్యాయ సిబ్బందితో ఆత్మీయ సమావేశం



**వింజమూరు,ఫిబ్రవరి17ప్రభాతవార్త:** వింజమూరులోని ఎస్‌వి కన్వెన్షన్ హాల్లో శుక్రవారం ప్రవేటు ఉపాధ్యాయులతో తూర్పురాలయసీమ ఉద్యోగ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండూ పాఠశాలను నిర్వహిస్తున్నానని ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిగా నిలిచేందుకు తనకు తోడ్పాటును అందించిన తన ఆత్మీయ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో తమప్రాధాన్యతా ఓటును వేసి అఖండ మెజార్టీతో తనను గెలిపించాలన్నారు.అనంతరం ఆయన్నుప్రవే టు పాఠశాలల యాజమాన్యం, సిబ్బందిసన్మానించారు.ఈకార్యక్రమంలోమద్దూరుగోపాల్‌రెడ్డి,ఉదయశంకర్‌రెడ్డి,పోలుఅంకిరెడ్డి,ఎస్.ఐజాక్ ,ఎన్.మహేష్,ఎన్.వాసుదేవరెడ్డి, ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివరాత్రికి ఆలయాలు ముస్తాబు

**చేజర్ల,ఫిబ్రవరి17ప్రభాతవార్త:** మండలంలోని శివాలయాలన్నీ శివరాత్రిని పురస్కరించుకొని ముస్తాబు చేశారు.కోటితీర్థంలోని కోటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుద్దీప కాంతులతో అలంకరించారు. స్వామి, అమ్మవార్లకు పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. చేజర్ల శివాలయం, టికెపాడులోని నాగేశ వ్వరస్వామి ఆలయం, ఆదూరుపల్లిలోని లింగేశ్వరస్వామి ఆలయం, దాచూరమ్మగుడిలను ముస్తాబు చేశారు. ప్రతి ఏటా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, ఉత్సవాలు నిర్వహిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తారు. కోటితీర్థంలోని కోటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్ధం మెడికల్‌క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు ఆలయ పాలకమండలి చైర్మెన్ గోతం మాధవి తెలిపారు. నెల్లూరు నుండి కోటితీర్థంకు ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఆర్టీసి అధికారులు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి కోటితీర్థంలోని కోటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు విచ్చేస్తారు. ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని దేవాదాయశాఖ అధికారులు పేర్కొన్నారు.

## 24వతేదీన మాలకొండలో బహిరంగ వేలం

**వలేటివారిపాలెం పిబ్రవరి 17, ప్రభాతవార్త:** వచ్చే ఆర్థిక సంవత్సరం అనగా ఏ ప్రిల్ 1,2023 నుండి మార్చి 31, 2024 వరకు మాలకొండ శ్రీ మాల్యాద్రిలక్ష్మీనరసింహాస్వామి వారికి భక్తులు సమర్పించు మూడు రకంల ఐటమ్‌లకు సంబందించి మూడవ సారి బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు తెలిపారు.ఈ నెల 24వ తేదీన కొండపైన దేవాదాయధర్మాదాయ శాఖాధికారులు సమక్షంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆసక్తి,అర్హత,అవసరముగల టెండరుదారులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. స్వామివారికి భక్తులు సమర్పించు కొబ్బరిచిప్పలు ఎండువి,పచ్చివి వసూలు హక్కుతోపాటు కొండపైన కొబ్బరికాయలు,అద్దములు, పొటోలు,పూలు,నిమ్మకాయలు పూజా ద్రవ్యములు (కొబ్బరికాయలు మినహా)అమ్ముకును హక్కును బహిరంగవేలం వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల వారు రూ.2లక్షలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాల్సిందిగా ఆయన తెలిపారు. ఇందుకు సంబందించిన షరతులు, నియమనిబంధనలకు ఆలయ సహాయ కమీషనర్ వారికిని సంప్రదించాల్సిందిగా ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## స్టేట్‌బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**వలేటివారిపాలెం పిబ్రవరి 17, ప్రభాతవార్త:** ఖాతాదారులుకు అత్యాధునిక, అత్యుత్తమ సేవలు అందించడంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందంటుందని స్దానిక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ శ్రీకాంత్ అన్నారు.శుకృవారం వలేటివారిపాలెంలో స్దానిక స్టేట్‌బ్యాంక్ మేనేజర్ నరేష్‌బాబు ఆధ్వర్యంలో మేగా రాత్రిశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని బ్యాంకు ఖాతాదారులుకు అందిస్తున్న సేవలు వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు అత్యాధునిక సేవలుతోపాటు, పలు సామాజిక కార్యక్రమాలు సైతం బ్యాంకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో బాగంగా కోట్లాదిరూపాయలను వివిధ పధకాల ద్వారా ఖాతాదారులుకు అందచేస్తున్నట్లు తెలిపారు. స్దానిక మేనేజర్ నరేష్‌బాబు మాట్లాడుతూ బ్యాంకులో స్వయం సహాయక సంఘాలకు టరమ్ లోనులు,వ్యవసాయ దారులకు పంటరుణాలు, గృహారుణాలు, ముద్ర రుణాలు,పర్సనల్ రుణాలు ప్రధాన మంత్రిజీవన్‌జ్యోతి, సురక్షభీమా, అటల్‌పెన్షన్ యోజన స్టేట్‌బ్యాంకు ప్రమాద భీమా తదితర సౌకర్యాలను నిరి ్వఘ్నంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.బ్యాంకు అమలు చేయు కార్యక్రమాలను కళాజాత ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్దానిక ఉపసర్పంచ్ గురిజాల క్రిష్టయ్య, వైసీపీ మండల నేత పరిటాల వీరాస్వామితోపాటు బ్యాంకు సిబ్బంది పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

## కావలి శివాలయం బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే దంపతులకు ఆహ్వానం



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** కావలి పట్టణంలో వేంచేసియున్న శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి(కావలి శివాలయం) ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మిలను ఆలయ ప్రధాన అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్ ఆహ్వానం పలికారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆహ్వానపత్రిక అందజేసి ఆహ్వానించారు.

## ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎంపి



**ఆత్మకూరు,ఫిబ్రవరి17ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం సెంటర్‌లోని దివంగత మంత్రివర్యులు మేకపాటి గౌతమ్‌రెడ్డి విగ్రహం వద్ద జరగనున్న నిర్మాణ పనులను శుక్రవారం సాయంత్రం నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి పరిశీలి ంచారు. విగ్రహం వెనుక వైపున ఆర్చ్ నిర్మాణాన్ని పరిశీలించి ఇంజనీర్లకు పలు సూచనలు అందజేశారు. ఈనెల 21 మంగళవారం దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ప్రధమ వర్ధంతి జరగనున్న నేపథ్యంలో విగ్రహం వద్ద నిర్మాణపనులు ఆయన నాయకులతో కలసి పరిశీలించారు. నిర్మాణపనులు పూర్తిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు .

## ముసునూరులో నూతనంగా నిర్మిస్తున్న కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు మెయిన్ రోడ్డు విస్తరణలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజిలను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, నాయుడు రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ రాజ్యం పోవాలి...రామరాజ్యం రావాలి



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రౌడీ రాజ్యం పోవాలని, రామరాజ్యం రావాలని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ మాలేపాటి సుబ్బానాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కావలి పట్టణ 40వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం 28వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి మాలేపాటి టిడిపి నేతలతో వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల సమస్యల్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. వైసిపి పరి పాలనపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత వుందో ఈ వార్డులోని ప్రజలతో మాట్లాడితే అర్థమవుతుందన్నారు. ఈ వార్డులో దోమల, పందుల సమస్య విపరీతంగా వుందని ప్రజలు విషజ్వరాల బారినపడి వైద్యశాలల చుట్టు తిరగలేక తల్లడిల్లిపోతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారో అర్ధం కావడం లేదన్నారు. అప్పు తీసుకురానిదే రాష్ట్రంలో ఏ కార్యక్రమం జరిగే పరిస్థితిలో లేదని ఇది అంతా జగన్‌రెడ్డి ఘనతేనని విమర్శించారు. ప్రజల ఖాతాలలో పది పదిహేను వేలు డబ్బులు వేసినంత మాత్రాన వారి జీవితాలు బాగు పడవన్నారు. స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా వైసిపి ప్రభుత్వం ఆలోచన చేయడం లేదన్నారు. అరకొర సంక్షేమంపైనే జగన్‌రెడ్డి దృష్టి పెట్టి అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టారని విమర్శించారు. రాజధాని అమరావతి నిర్మాణాన్ని నిలిపివేయడంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒకరు కూడా ముందుకు రావడం లేదన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగిపోయాయన్నారు. ఈ మూడు న్నరేళ్ళలో ఈ వర్గాలకు ఏమి మేలు జరిగిందో చెప్పాలన్నారు. గత టిడిపి పాలనలో పరిపాలన బాగా వుండే దన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతుందన్నారు. రానున్న ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డికి ఓటు వేయ కూడదని ప్రజలు నిశ్చయించుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం తథ్యమన్నారు. టిడిపి అధికారంలో వున్నప్పుడు ముస్లింలకు రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలు వంటి అద్భుతమైన పథకాలు అందించడం జరిగిందన్నారు. ఈ వైసిపి ప్రభుత్వంలో ముస్లింలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, షేక్ రఫి, రవి, కుందుర్తి కిరణ్‌కుమార్, షేక్ మస్తాన్, తటవర్తి వాసు, గుండ్లపల్లి శివాజీ, మంచాల ప్రసాద్, పోతుగంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాలలో చికిత్స పొందుతున్న వైసిపి నేతను పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త;** నెల్లూరు అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతున్న నెల్లూరు నగర వైసిపి మైనార్టీ నేత షామీర్ పఠాన్‌ను శుక్రవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల దుండగుల దాడిలో గాయాల పాలై వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి తదితరులు వున్నారు.

## రానున్న ఎన్నికల్లో జగనన్నను, కావలి ప్రతాపన్నను గెలిపించాల్సిన బాధ్యత మీదే



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో సియంగా జగనన్నను, కావలిలో ఎమ్మెల్యేగా ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత సచివాలయాల ఉద్యోగులపై ఎంతైనా వుందని వైసిపి నేతలు తెలిపారు. కావలి పట్టణ మన్నెంగోపాలకృష్ణారెడ్డి కళ్యాణమండపంలో మెడికల్ సెలవుపై వెళ్లిన కమిషనర్ బి.శివారెడ్డికి శుక్రవారం కావలి మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సచివాలయాల ఉద్యోగస్తులు, వైసిపి నేతలు ఘనంగా సత్కరించారు. బదిలీ అయితేనో, పదవీ విరమణ పొందితేనో అధికారులకు సన్మానం చేయడం ఆనవాయితి. అయితే కావలి మున్సిపల్ కమిషనర్ మెడికల్ సెలవుపై వెళ్లారు. ఆయనకు బదిలీ సన్మానం చేయడం పట్ల కావలి పట్టణంలో హాట్‌టాపిక్‌గా మారింది. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు పాల్గొని సచివాలయ ఉద్యోగస్తులకు రానున్న ఎన్నికలపై దిశనిర్దేశాన్ని చేశారు. జగనన్న పుణ్యం వల్లే మీ అందరికి సచివాలయాల్లో ఉద్యోగస్తులుగా బాధ్యతలు చేపడుతున్నారన్నారు. అందువల్ల రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వున్న సచివాలయాల ఉద్యోగస్తులు, కావలి నియోజకవర్గంలో పనిచేస్తున్న సచివాలయాల ఉద్యోగస్తులు జగనన్నను, ప్రతాపనన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీనివాసులు, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి సోదరులు, బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, డాక్టర్ మనోహర్‌బాబు, కాటా కృష్ణారెడ్డి, షాహుల్ హమీద్, దస్తగిరి, తదితర నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష నిర్వహించిన ఆర్డీవో



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలపై కావలి ఆర్డీవో శీనా నా యక్ వివిధ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సిబ్బంది, తహశీ ల్దార్లు, ఎఫ్ఎఫ్‌టి, ఎస్ఎస్‌టి, యంసిసి టీ ములు పాల్గొన్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అ నుసరించాల్సిన పద్దతులు తదితర విషయా లపై ఆయన సమీక్ష నిర్వహించారు.

## వక్ఫ్‌బోర్డు ఆధీనంలో ఎఎస్‌పేట దర్గా

**ఉదయగిరి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన ఎఎస్‌పేట దర్గా బాధ్యతలను రాష్ట్ర వక్ఫ్‌బోర్డు తీసుకోవడంపై జిల్లా వక్ఫ్‌బోర్డు డైరక్టర్ గడియాల్సి యజ్దాని ,ఉపసర్పంచ్ ముత్తుజా హుసేన్‌హర్షం వ్యక ం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లీం సోదరుల సమస్యలు తీర్చేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని ఎఎస్‌పేట దర్గా సమస్య వచ్చిన వెంటనే రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఖాదర్‌భాషాను ఎఎస్‌పేట దర్గా వక్ ్ఫబోర్డు ఆదినంలోకి తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు.ఎఎస్‌పేట దర్గాను రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఆదీనంలోకి తీసుకోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర వక్ ్ఫబోర్డు చైర్మన్ ఖాదర్‌భాషాలకు కృతజ్ఞతలు తెలిపారు.వక్ఫ్‌బోర్డు ద్వారా దర్గాకు వచ్చే భక్తులకు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్గా ఔనత్యాన్ని దర్గా ప్రాముఖ్యతను ఖచ్చితంగా నెరవేరుస్తామని పేర్కున్నారు.

## లేగుంటపాడులో ఎడ్ల పరుగు ప్రదర్శన

కోవూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో శనివారం మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రస్దాయిజూనియర్ ఎండ్ల పరుగు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గునుపాటి మిత్రమండలి సభ్యులు తెలిపారు. ఈపోటీలో గెలుపొందిన విజేతలకు 5 నగదు బహుమతులతోపాటు భారీ స్దాయిలో వెండి కప్పులు అందజేయడం జరుగుతుందని అన్నారు.పాల్గోనే ఎడ్ల జట్టులు శనివారం ఉదయం 7 గంటలకల్లా లేగుంటపాడు గ్రౌండ్‌కు హాజరు కావాలని వారు కోరారు.

## విద్యార్థులకు విజయదీపికలు పంపిణీ



**బిట్రగుంట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు శుక్రవారం విజయదీపికలు పంపిణీ చేశారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు వారిలో నైపుణ్యత పెంచేందుకు జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ సహకారంతో ముద్రించబడిన ఈ విజయదీపికల్ని గ్రామ సర్పంచ్ గందూరు మంజుల, జెడ్పీటీసీ సభ్యురాలు మద్దిబోయిన కీర్తనలు విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యనందించేందుకు నాడు-నేడు పథకం ద్వారా మౌలిక వసతుల కల్పన, ట్యాబ్లు, విజయదీపికలను పంపిణీ చేయడం హర్షించదగ్గ పరిణామమన్నారు. పరీక్షల సమయం దగ్గరపడుతున్నకొద్ది విద్యార్థులు వీటిని ఉపయోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని వారుఆకాంక్షించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్‌ఠాగూర్, చెంచులక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాగులవరంలో ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు



**బిట్రగుంట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరం గ్రామంలో శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమైనాయి. తొలిరోజు జరిగిన కార్యక్రమంలో శివాలయంలో నవగ్రహ మండపం నిర్మించిన దాత సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, ఆయన సతీమణి సౌజన్య దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించి త్రిశూల పూజ, నవగ్రహ మండప ఆరాధన, హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, శివమాల ధరించిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జెబి కళాశాల్లో ఎన్‌సిసి నావెల్ క్యాడెట్స్‌కు అభినందన



**కావలి రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** కావలి జవహర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్‌సిసి నావెల్ క్యాడెట్స్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజగోపాల్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నెల్లూరు 10(ఎ) నావెల్ యూనిట్ ఆధ్వర్యంలో విశాఖపట్టణంలో నౌకాదళ శిక్షణా శిబిరం జరిగిందన్నారు. ఈ శిక్షణా శిబిరంలో యుద్ధనౌకలను ఎలా నడపాలి, సముద్రంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఎలా అధిగమించాలి అనే అంశంపై క్యాడెట్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నెల్లూరు 10(ఎ) నావెల్ యూనిట్ తరపున ఇద్దరు పాల్గొంటే ఆ ఇద్దరు కావలి జవహర్ భారతి విద్యార్థులు కావడం విశేషమన్నారు. ఈఇద్దరు విద్యార్థులు ఆర్.రమణ, జి.కృష్ణప్రశాంత్‌లు బిఎస్సీ(ఎంపిసిఎస్) రెండో సంవత్సరం చదువుతున్నారన్నారు. ఈ విద్యార్థులను ప్రశంసించి ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను ఆయన అందజేశారు. అనంతరం విద్యార్థులను, ఎన్‌సిసి (నావెల్ యూనిట్) కేర్ టేకర్ టి.హరికృష్ణను విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కు మార్‌రెడ్డి, జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డిలు అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన ఎన్‌సిసి క్యాడెట్స్ శిక్షణలో ముందంజలో వుండాలని కోరారు.

## మా పొలాన్ని అప్పగించండి



**అనుమసముద్రంపేట ,ఫిబ్రవరి17ప్రభాతవార్త:** తమకు ప్రభుత్వం పంపిణీ చేసిన రెండు ఎకరాల పొలాన్ని అనుమసముద్రం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకొని అడిగితే దౌర్జన్యం చేస్తున్నారని ఏఎస్‌పేట తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏఎస్‌పేటకు చెందిన బాధితుడు ముప్పూరి శ్రీనివాసులు అర్ధనగ్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టాడు. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని అనుమసముద్రం గ్రామ సర్వే నెంబర్ 977.4లో ప్రభుత్వం రెండు ఎకరాల సిజెఎఫ్ఎస్ భూమిని అందజేసిందని అయితే అనుమసముద్రం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆ పొలాన్ని ఆక్రమించుకొని అడిగితే దిక్కున్నచోట చెప్పుకోవాలని బెదిరిస్తున్నాడని వాపోయారు. ఈ విషయమై తహసిల్దార్ కార్యాలయం చుట్టూ గత రెండు నెలల నుండి తిరుగుతున్నా అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్ర వారం తహసిల్దార్ కార్యాలయం వద్ద న్యాయం చేయాలని కోరుతూ అర్ధనగ్న ప్రదర్శన నిర్వహజంచారు. తమ పొలాన్ని తమకు అప్పగించాలని కోరారు. దాంతో తహసిల్దార్ ఎం.సుభద్ర స్పందిస్తూ వారం రోజుల లోపల సమస్యను పరిష్కరించి రికార్డులపరంగా ఎవరికి వర్తిస్తుందో వారికి అందజేస్తామన్నారు. అప్పటివరకు కంప్యూటర్ అడంగల్ ఎవరిపేరుమీద రాకుండా బ్లాక్ చేస్తామని హామీ ఇచ్చారు.

## ఈ-క్రాప్ నమోదు వలన రైతులకే ఉపయోగాలు

**కోవూరు,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు తాము వేసిన పంటలను ఈ క్రాప్, ఈకేవైసీ నమోదు చేసుకోవడం వలన రైతులకే అనేక ఉపయోగాలు ఉన్నాయని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవవూరు సబ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఆమె ఈ క్రాప్ నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏమైన ఇబ్బందులు జరిగి పంట నష్టం సంబవిస్తే ఈ క్రాప్ నమోదు చేసుకుంటేనే నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే పలు సబ్సిడీ పథకాలు , రైతుభరోసా, వారివారి ఖాతాల్లో పడాలంటే ఈ క్రాప్ నమోదు తప్పనిసరి అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు సహకరించాలన్నారు. ఇప్పటివరకు కోవూరు సబ్‌డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు గానూ 65447 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తుండగా ఇప్పటివరకు 53744 ఎకరాలకు ఈ క్రాప్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 20వ తేదిలోగా ఈ క్రాప్, ఈకేవైసీ నూరుశాతం నమోదు చేసేలా ఆయా మండలాల్లోని వ్యవసాయ సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇవి పూర్తయిన తర్వాత 26వ తేది నుంచి 28 తేది వరకు అన్ని రైతుభరోసా కేంద్రాల్లో నమోదు చేసిన ఈ క్రాప్, ఈకేవైసీ చేసిన రైతుల వివరాలను నోటీస్ బోర్డులో ఉంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇవన్నీపూర్తయిన తర్వాత మాఅర్చి 5వ తేదిన తుది జాబితాను ప్రకటించాలన్నారు. ఐదు మండలాల్లోని మండల వ్యవసాయాధికారులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## డీఈవోను అభినందిస్తున్న కిషోర్



**కోవూరు,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ నందకిషోర్ శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవానిని కలిసి పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్‌లు ఉన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు



**కోవూరు,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టరన విజేత అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోవూరు ఆరోగ్య కేంద్రంలో జనరల్ ఫిజీషియన్ చిన్న పిల్లల డాక్టర్, మత్తు డాక్టర్, అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉన్నారని, వారందరి సమిష్టి సహకారం కారణంగా కోవూరు సీహెచ్‌సీకి రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు జిల్లా స్థాయిలో 1వ ర్యాంకు సాధించడం జరిగిందన్నారు. అన్ని విభాగాలకు సంబంధించి మంచి నైపుణ్యం గల వైద్యులు అందుబాటులో ఉన్నారన్నారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రయోగశాలలో లివర్, కిడ్నీ, కొలస్ట్రాల్ వంటి పరీక్షలు కూడా రోగులకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. సర్జరీకి సంబంధించి కూడా ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా చిన్నపిల్లలకు సంబంధించి ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా కూడా సేవలు అందించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాయకల్ప కార్యక్రమాన్ని త్వరలోనే సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోగులు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, డాక్టర్ సలావుద్దీన్, డాక్టరన పెంచలయ్య, డాక్టర్ భారతి, డాక్టర్ కౌషిక ఉన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు



**కోవూరు,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేస్తున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులు కోటప్పకొండ కింద నుంచి పాదయాత్ర చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ కోవూరు ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు కోరుకునే విధంగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయాలని ఆ స్వామిని కోరుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కృష్ణచైతన్య, తదితరులు ఉన్నారు.

## శివరాత్రి వేడుకలకు ఆలయం ముస్తాబు



కోవూరు,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవాలయాన్ని మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యుద్దీపాలతో ముస్తాబు చేసే కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వాహణ అధికారి దర్గయ్య, చైర్మన్ బి. సురేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా క్యూలైన్‌లు కూడా ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా ఈవో తెలిపారు.

## సైనిక వెల్‌ఫేర్ ఫండ్ అందజేసిన అర్భన్ టీఎల్‌ఎఫ్ 4



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్రకు నెల్లూరు పట్టణ సమైక్య అర్బన్ 4 ప్రతి సంఘ సభ్యురాలి వద్ద నుంచి సేకరించిన సైనిక వెల్‌ఫేర్ ఫండ్‌కు విరాళంగా రూ. 61500 అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎల్‌ఎఫ్ అధ్యక్షురాలు శాంతి, ఫాతిమా రిజ్వానా, సీఎంఎం కాంతయ్య, సీవోలు శ్రీనివాసులు,ప్రతాప్ సురేష్, బి.అంకయ్య, బి.ఎల్.సురేంద్ర, ఏవో ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ జె.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఇంత మొత్తాన్ని మన సంఘాల వాళ్ల సైనికుల సేవలకు గుర్తింపుగా అందజేయడం హర్షదాయకమని, ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

## అన్నింటికీ సేవే మార్గం



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** అన్నిటికీ సేవ ఒక్కటే మార్గమని మనిషికి సంతృప్తినిచ్చేది కూడా సేవ ఒక్కటేనని శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పి.శ్రీరామరాజు పేర్కొన్నారు. ఈ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నెల్లూరు బివి నగర్‌లోని కార్యాలయం నందు ఓబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటశశికాంత్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు మాట్లాడుతూ మనిషి జీవితం ఎంతో విలువైనదని, అటువంటి జీవితాన్ని సార్థకం చేసుకోవాలని కోరారు. శశికాంత్‌రెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్‌రెడ్డి, రామకృష్ణ, కె.మురళీమోహన్‌రాజు, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న పుర మందిరంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని పురమందిరంలో ఈ నెల 19వ తేదీన టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు అభినవ చంద్రబాబు బీరంగుంట



శ్రీనివాసులు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థాని క ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి వివిధ సాంస్కృతిక పోటీలు, ప్రత్యేక కళా ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శాస్త్రీయ నృత్యాలు, సినీ డ్యాన్స్, పాటల పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్, యోగా తదితర పోటీలు ఉంటాయని తెలిపారు. అదే రోజు రాత్రి జరుగు సభా కార్యక్రమంలో గుర్తించబడిన ఎన్టీఆర్ వీరాభిమానులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు విలువైన బహు మతులతో పాటు గోల్డ్ మెడల్స్, షీల్డులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుకరించడం జరుగు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలో స్వర్ణలహరి ఆర్కెస్ట్రా నాగేంద్ర నేతృత్వంలో సంగీత విభావరి ఘనంగా జరుగుతుందన్నారు. ఈ సాంస్కృతిక పోటీలలో పాల్గొనదలచిన వారు స్వయంగా గానీ లేదా 98665 22945 నెంబరును సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్ర మానికి సంగీత అభిమానులు, కళ్యాప్రియులు, ఎన్టీఆర్ అభిమానులు, నగర ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు దగ్గుబాటి రాధాకృష్ణ, ఎ.గోవిందరాజులు, ఎం.సి.సుబ్రహ్మణ్యం, జి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**పాసు పుస్తకములు పోయినవి**

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం, రావిపాడు గ్రామానికి చెందిన **గొలుసు విజయ**, W/o బాలయ్యకు సంబంధించి 384 ఖాతా నెంబరు కలిగిన S.No. 422-1 గల 4.00 ఎకరాల పొలంకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకములు వింజమూరులో జిరాక్స్ తీసుకుంటుండగా పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది సెల్ నెంబరుకు తెలియ జేయగలరు.

**- గొలుసు విజయ, సెల్ : 9505550532**

## జెవివి సందేశాత్మక పాటల పోటీలు



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో కావలి రెడ్‌క్రాస్ భవనంలో శుక్రవారం సందేశాత్మక పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించి మాట్లాడారు. సైన్స్ వారోత్సవాలలో భాగంగా 5వ రోజు నిర్వహించిన సందేశాత్మక పాటల పోటీలలో 30 పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాలుగా చేసి పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. న్యాయనిర్ణేతలుగా రామచంద్రయ్య, యం.సాయిలక్ష్మి, స్వర్ణలత, జయశ్రీలు వ్యవహరించారన్నారు. ఈ నెల 21వ తేది మధ్యాహ్నం 2 గంటల నుండి రెడ్‌క్రాస్ భవనంలో జూనియర్స్, సీనియర్స్ విద్యార్థులకు విడివిడిగా క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, ఉపాధ్యక్షులు పాపిశెట్టి జానకిరామయ్య, కందికట్టు నారాయణ, సంయుక్త కార్యదర్శులు ఎస్.కె.ఖాదర్‌బాషా, శ్రీకర్ల వెంకయ్య, సీనియర్ సభ్యులు జాన్, ఎస్.రమణయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజేత పాఠశాలలో మహాశివరాత్రి వేడుక



**పొదలకూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** పొదలకూరు పట్టణంలోని రామమందిరం వీదిలో ఉన్న విజేత ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో శుక్రవారం ముందస్తు మహాశివరాత్రి వేడుక వైభవంగా జరి పారు .ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వర్లు వేషదారణలో విద్యార్దులు ఇద్దరు హాజరై అందర్ని అశ్చర్య పరిచారు. వేడుకకు హాజరైన విద్యార్ధిని విద్యార్దులు సాంప్రదాయ దుస్తులలో వేడుకలలో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కామాక్షి మాట్లాడుతు పరమ పవిత్రమైన మహాశివరాత్రి పండుగ ఈ పాఠశాలలో విద్యార్దుల మద్య జరుపుకోవడం ఎంతో ఆనందకరంగా ఉందని అన్నారు. పండుగలన్నింటిలోకి ప్రత్యేకమైన శివరాత్రి విశిష్టత గురించి పలువురు చిన్నారులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు టి స్వప్నరెడ్డి,సహ ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## అమరావతి పాఠశాలలో దర్శినమిచ్చిన శివకుటుంబం



**పొదలకూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** పొదలకూరు పట్టణంలోని అమరావతి పాఠశాలలో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని ముందస్తు శివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో పాల్గోనేందుకు స్వయంగా ఆదిదంపతులు కుటుంబంతో చిన్నారుల వేషదారణలతో హాజరై అందర్ని ఆశ్చర్యపరిచారు. ముఖ్యమంగా పార్వతీ పరమేశ్వరుల వేషాదారణతో ఒ విద్యార్ధిని,విద్యార్ధి దర్శనమివ్వగా విఘ్నేశ్వరుడు సుబ్రమణ్యంస్వామిగా గంగాదేవి వేషాలు ధరించి కైలాసం నుండి శివకుటుంబం వేడుకను కళ్లారా తిలకించేందుకు విచ్చేసినట్లుగా వేడుకలలో పాలుపంచుకున్నవారు ఆనందం వ్యక్తం చేశారు. ముందుగానే పాఠశాలలో ఆద్యాత్మికత ఉట్టిపడేలా పాఠశాల ఆవరణం మొత్తం ఆదిదంపతులకు స్వాగతం పలుకుతు మామిడి తోరణాలతో వివిన్న రకాల పుష్పాలతో అలకంరించి ప్రత్యేక వాతావరణాన్ని నెలకొల్పారు. కరస్పాండెంట్ కె.సురేష్ మాట్లాడుతు పార్వతీ పరమేశ్వరుల కుటుంబం గురించి శివరాత్రి ప్రతే్యకత గురించి విద్యార్దులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకుఉపాధ్యా యని, ఉపాధ్యాయులతోపాటు విద్యార్దులతల్లిదండ్రులు పట్టణంలో పలువురు ప్రజలు విశేషంగా హాజరైయ్యారు.

## పదోతరగతి విద్యార్దులకు విజయదీపిక



**ఉదయగిరి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒ మస్తాన్‌వలి మండల పరిధిలోని ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతు ప్రభుత్వం సరఫరా చేసిన పదోతరగతి విద్యార్దుల విజయదీపిక స్టడి మెటిరియల్‌ను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా పదోతరగతి చదివే ప్రతి విద్యార్ధికి ఈ విజయదీపిక అందించి పబ్లిక్ పరిక్షలలో మంచి మార్కులతో నూటికి నూరుశాతం ఫలితాలు సాదించే విధంగా ఉపాధ్యాయులు ,ప్రధానో పాధ్యా యులు,బాధ్యత తీసుకొని విజదీపిక స్టడి మెటరీయల్‌లోని కంటెంటును ప్రతి విద్యార్ధికి అర్ధం అయ్యే విధం గా సులభరీతిలో బోదించాలని ఆయన తెలిపారు. మండల విద్యాశాకాధికారి,కార్యలయ సిబ్బంది,అప్పసముద్రం ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లురెడ్డి,కృష్ణంపల్లి ఉపాధ్యాయులు డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు వెళ్లి సంక్షేమపథకాలు వివరించండి



**బుచ్చి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** గృహసారదులు,సచివాలయ కన్వీనర్లు, సంయుక్తంగా ప్రతి గడపకు వెళ్లి వైసిపి మూడున్నార సంవత్సరంలో చేసిన సంక్షేమపథకాల గురించి వివరించాలని కోవూరు శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచించారు.బుచ్చిరెడ్డిపాళెం ఎంఎం ఫంక్షన్‌హాల్‌లో గృహసారధులకు, సచివాలయ కన్వీనర్లకు జరిగిన శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడుతు కరోనా సమయంలో ఒక్కపార్టీ కూడా బయటకు రాకుంటే వైసిపి నాయకులు,కార్యకర్తలు,వాలింటర్లు ముందుకు వచ్చి ప్రజల ప్రాణాలు కాపాడుకున్నారని ఆయన స్పష్టం చేశారు.ఇతర రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలు అందించారని ఆయన తెలిపారు.ప్రజలకు మేమున్నాం అంటు భరోసా ఇచ్చింది వైసిపి నాయకులని ఆయన తెలిపారు. వాలింటర్ల కుటుంబం నుండే గృహసారధులు వుంటారని ఆయన తెలిపారు.ప్రతి వలింటర్‌కి 50 గృహాలు ఇవ్వడం జరిగిందని దానికి సంబంధించిన డేటా తీసుకొని ప్రతి ఇంటికి వెళ్లి వారితో మాట్లాడాలని సూచించారు.మార్చి 18 నుండి 27 వరకు ఈకార్యక్రమాన్ని నిర్విఘ్నంగా చేయాలని సూచించారు. చంద్రబాబునాయుడు పని అయిపోయిందని,నారాలోకేష్ పాదయాత్రకు స్పందన లేదని,పవన్‌కళ్యాణ్ సూట్‌కేసులకు అమ్ముడుపోయి స్టేట్‌మింట్లు ఇస్తున్నాడని ఆయన విమర్శించారు. అనంతరం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసినా ఒ అద్బుతం అని అన్నారు. సచివాలయ,వాలంటరీ వ్యవస్థ ప్రవేశపెట్టి దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు.మరో ముందడుగు వేసి గృహసాదరులను ప్రవేశపెట్టి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని ముందుకు వెళుతున్నారని చెప్పారు.2024లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తద్యమని,అలాగే శాసనసభ్యులుగా మరోసారి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఘన విజయం సాధించనున్నారని ఆమె పేర్కొన్నారు.అనంతరం తూర్పు రాయలసీమ గ్రాడ్యూవేట్ అభ్యర్ధి పేర్నేటి శ్యాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో పోటి చేశానని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు.మాది కోట మండలం అని నల్లపరెడ్డి వారి కుటుంబం అంటే ఎంతో అభిమానమని ప్రసనన్న ఆశీర్వాదంతో నియోజకర్గంలో మంచి మెజార్టీ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా గృహసా రదు లు,సచివాలయ కన్వీనర్ల విధివిధానాల గురించి స్కీన్‌పై వివరించారు.ఈకార్యక్రమంలో తూర్పు రాయల సీమ గాడ్యూయేట్ అభ్యర్ధి పేర్నేటి శ్యాం ప్రసాద్‌రెడ్డి,జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన బాబురెడ్డి,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,వైస్ చైర్మన్ షేక్.షాహుల్, పెన్నాడెల్టా మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి ,జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు,కోడూరు మధుసూదన్‌రెడ్డి,వైసిపి నాయకులు,కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు,గృహసారధులు, తదితరులు పాల్గోన్నారు.

## ప్లాస్టిక్ వాడకం నిర్మూలన కోసం
## శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్దుల ర్యాలీ



**బుచ్చి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడి యం స్కూల్ విద్యార్దులు ప్లాస్టిక్ వాడం నిర్మూలన కోసం ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని నగర్ చైర్‌ప ర్సన్ మోర్ల సుప్రజ జెండా ఊపి ప్రారంభించారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ,మోర్ల జయంతి ముఖ్య అతిదులుగా పాల్గోన్నారు.అనంతరం బైపాస్‌రోడ్డు,ముంబాయి రహదారిమీదుగా విద్యా ర్దు లు ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం వద్దంటు విద్యార్దులు నినాదాలు చేశారు.ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అర్దం అయ్యేలే విద్యార్దులు ప్లకార్డులు చేతబూని ర్యాలిని చేశా రు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయులు జార్జిరాయ్, సిబిఎస్‌సి ప్రధానోపాధ్యాయురాలు హన్వితారెడ్డి, ఎ.ఒ సుజాత, ఉపాధ్యాయ బృందం విద్యార్దులు పాల్గోన్నారు.

## సెబ్ అధికారుల దాడులు.. వ్యక్తి అరెస్టు




**కోవూరు,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** : కోవూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం ఎస్‌ఈబీ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోవూరు సెబ్ సీఐ నరహరి ఆధ్వర్యంలో దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా జి. వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 11 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## సాంకేతిక అంశాలపై ఇంజనీరింగ్ విద్యార్ధులకు అవగాహన అవసరం



**కోవూరు,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** ఎంబెడెడ్ సిస్టమ్‌లో వస్తున్న నూతన సాంకేతిక అంశాలపై ఇంజనీరింగ్ విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకునేందుకే వారికోసం ప్రత్యేకంగా వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన ఎస్ఏకే ఇన్‌ఫార్మేటిక్స్ నిర్వహిస్తున్న వర్క్‌షాప్ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమర్జింగ్ ట్రెండ్స్ అయిన వీఎల్ఎస్ఐ డిజైన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఐఓటీ అండ్ ఎంబెడెడ్ సిస్టమ్స్ అనే సాంకేతిక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకే వీటిని నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల ఈసీ విభాగాధిపతి డాక్టర్ యు. పెంచలయ్య మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్‌లోని అంశాలను ఫైనల్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త కె. చంద్రశేఖర్, ఈసీఈ అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

## రావణాసేవ ఉత్సవంలో భీమేశ్వరస్వామివారు



**సంగం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** సంగం మండలం లోని వంగల్లు గ్రామంలో కామాక్షిదేవి సమేత భీమేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా స్వామి వారు రావణాసేవ ఉత్స వంలో భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్దఎత్తున పాల్గోని స్వా మివారిని దర్శించుకున్నారు.కార్యక్రమాలను ఆల య కమీటి వారు పర్య వేక్షిం చారు .రావణాసేవను రఘుస్వామి అలంకరించారు.

## అరాచకాలు, దౌర్జన్యాలపై ప్రశ్నిస్తే అసోసియేషన్ నుంచి తొలగిస్తారా !




**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** కావలి పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, వైసిపి మున్సిపల్ మాజీ కౌన్సిల్ ఫ్లోర్‌లీడర్ కనమర్లపూడి నారాయణ అరాచకాలు, దౌర్జన్యాలపై ప్రశ్నిస్తే నియంతృత్వ పోకడలతో పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ నుంచి తొలగించడం ఏమిటని ఈ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు, టిడిపి వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం నేత రచయిత కోట రమేష్ ప్రశ్నించారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోట రమేష్ మాట్లాడారు. వారం రోజుల లోగా తనను అసోసియేషన్‌లో మరలా చేర్చుకోకపోతే సొసైటీ ఆఫ్ రిజిస్ట్రేషన్ యాక్ట్ కింద కోర్టుకు వెళ్తానని హెచ్చరికలు చేశారు. అంతేకాకుండా కనమర్లపూడి ఆరు పేజిల అరాచకాల చిట్టా బయటపెడతానని ఆయన హెచ్చరించారు. కావలి పాన్‌బ్రోకర్ అసోసియేషన్‌లో ఉపాధ్యక్షుడుగా పనిచేశానన్నారు. 20 సంవత్సరాలుగా సభ్యుడుగా కొనసాగుతున్నానన్నారు. వైసిపి నేత అసోసియేషన్ అధ్యక్షులు కనమర్లపూడి అరాచకాలపై ప్రశ్నించడం జరిగిందన్నారు. అయితే ఈ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చక్కా వెంకట సుబ్బారావు తనపై వ్యక్తిగత దూషణలు చేసి అసోసియేషన్ నుంచి తొలగించారన్నారు. ఏదైనా వుంటే కనమర్లపూడి సమాధానం చెబుతాడని చక్కా సుబ్బారావు మాట్లాడే హక్కు ఎక్కడిదన్నారు. నీతులు వల్లిస్తున్న చక్కా వెంకట సుబ్బారావు కోట్లాది రూపాయలు సంపాదించి కోటీశ్వరుడయ్యాడన్నారు. ఇలాంటి చక్కా సుబ్బారావు, ఆయన కుమారుడు ప్రభుత్వ పింఛన్లు తీసుకోవడం సిగ్గులేదా అని ఆయన ప్రశ్నించారు. కరోనా సమయంలో ఆనాటి గౌరవాధ్యక్షుడు కనమర్లపూడి ఆదేశాల మేరకు కుదవ అసోసియేషన్ ద్వారా 3 లక్షల 58 వేల రూపాయలు దండామన్నారు. వాటిలో 58 వేల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారన్నారు. మిగిలిన డబ్బులు కావలి ఎమ్మెల్యే చేతికి ఇచ్చామని ఈ నాయకులు చెబుతున్నారన్నారు. సభ్యుడుగా నేను కూడా చందా ఇచ్చానన్నారు. కరోనా వసూళ్ళ చందాలపై ప్రశ్నించినందుకు నన్ను ఏకపక్షంగా అసోసియేషన్ నుంచి ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఈ చిన్న విషయానికే ఉలిక్కిపడ్డ కనమర్లపూడి అరాచకాలు, సెటిల్‌మెంట్లు, అక్రమ లేఅవుట్స్, చట్టవిరుద్దంగా అపార్ట్‌మెంట్ల నిర్మాణాలు ఇలా ఆయన ఆరు పేజిల అరాచకాల చిట్టా వుందని ఇది కూడా త్వరలో బయటపెడతానని కోట రమేష్ హెచ్చరించారు. 20 ఏళ్లగా అసోసియేషన్‌లో కొనసాగుతున్న తనను తొలగించాలంటే అధ్యక్షుడుగా కనీస నిబంధనలు తెలుసా అని ఆయన ప్రశ్నించారు. సమావేశం ఏర్పాటు చేసి 2/3 మెజార్టీ సభ్యుల లిఖిత పూర్వకమైన తీర్మానం మేరకు తొలగించాలే తప్ప ఇంత నిరంకుశ పాలన అయితే ఎలా అని ప్రశ్నించారు. కావలి పాన్‌బ్రోకర్ అసోసియేషన్‌లో వున్న సభ్యులందరూ ఒక్కసారి ఆలోచించాలని కోట రమేష్ తెలిపారు.

## కృష్ణచైతన్యలో అంబరానంటిన ఫ్రెషర్స్‌డే సంబరాలు



**నెల్లూరు,ఫిబ్రవరి17 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్ధానిక కృష్ణచైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే సంబరాలు అంబరానంటాయి. ఎంబిఏ, ఎంసిఏ చదువుతున్న విద్యార్థులు జూనియర్స్‌కు ఈ సందర్భంగా ఘనస్వాగతం పలికారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిధులుగా కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్స్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు తమ విద్యాసంస్ధల్లో విద్యార్థులకు ఉత్తమమైన చదువుతోపాటూ క్రమశిక్షణ, విలువలను బోదించటం జరుగుతుందన్నారు. విద్యార్దులు ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవసరమైన అన్నీ వేదికలను, సౌకర్యాలను, ప్రోత్సాహకాలని తాము అందిస్తున్నామన్నారు. కేవలం 126మంది విద్యార్థులతో ప్రారంభమైన తమ ప్రయాణం 25 సంవత్సరాలుగా అన్నింటిలో ప్రధకంగా నిలుస్తుందన్నారు. ప్రస్తుతం 14000మంది విద్యార్థులతో విక్రమసింహపురి యూనివర్శిటీ పరిధిలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన విద్యాసంస్థగా ఆవిర్బవించిందన్నారు. అలాగే విద్యారుల్లో ఎవరైనా ప్రధమర్యాంకు సాదిస్తే బంగారు పతాకాన్ని వారి తల్లి పేరుమీద అందించటం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యూ.మల్లిఖార్జునయ్య, టి.జ్యోతి, అడ్మిన్ సుబ్బారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రషస్థాయి కబడ్డీ పోటీలకు కరేడు విద్యార్ధిని ఎంపిక



**ఉలవపాడు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త** మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్ధిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసరావు తెలియజేశారు.పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నపిన్ని మానస గత నెలలో మార్కాపురం మండలం గజ్జలకొండ ఉన్నత పాఠశాలో జరిగిన ఉమ్మడి ప్రకాశంజిల్లా జట్టు ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికై ఈ 5వ తేదీ నుండి 13వ తేదీ వరకూ గజ్జలకొండ ఉన్నత పాఠశాలలో జరిగిన శిక్షణా శిబిరంలో పాల్గొని వచ్చే నెల చిత్తూరు జిల్లా నగిరిలో జరుగు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 కబడ్డీ పోటీలలో ప్రకాశం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ఒగుబోయిన శ్రీనివాసులు చెప్పారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మానసను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది,కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీధర్‌రెడ్డి,గ్రామస్తులు అభినందిచారు.

## ఖైదీలు నేరప్రవృత్తికి దూరంగా వుండాలి



**కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** ఖైదీలు సత్ప్రవర్తనతో నేరప్రవృత్తికి దూరంగా వుంటూ సమాజంలో మమేకం కావాలని నెల్లూరు జిల్లా సబ్‌జైల్ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. కావలి సబ్‌జైలు ఆవరణలో శుక్రవారం డాక్టర్ రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో ఖైదీలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ వైద్యశాల గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ సుధీర్‌కుమార్ ఖైదీలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా సబ్‌జైల్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడారు. క్షణికావేశానికి లోనై కక్షలకు, కార్పణ్యాలకు పాల్పడటంతో జైలులో ఖాదీలుగా మగ్గాల్సి వచ్చిందన్నారు. అంతేకాకుండా కుటుంబానికి, సమాజానికి దూరమవుతున్నారని ఆయన తెలిపారు. అందుచేత క్షణికావేశాలకు లోను కాకుండా వుండాలన్నారు. జైలు పాలు కావద్దన్నారు. సబ్‌జైలుకు వచ్చిన ఖైదీలు పరివర్తన చెంది ఆరోగ్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, కావలి న్యాయస్థానాల స్వచ్ఛ భారత్ కమిటీ సభ్యుడు యం.మాలకొండారెడ్డి, నెల్లూరు సబ్‌జైలర్ రవిబాబు, కావలి సబ్‌జైలర్ కె.చినసుబ్బయ్య, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్‌ఒ



**వింజమూరు,ఫిబ్రవరి17ప్రభాతవార్త:** ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్‌ఒ, ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు కె.మాశిలామణి శుక్రవారం కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని పరామర్శించారు. ఇటీవల ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అనారోగ్యంతో చెన్నైలోని అపోలో వైద్యశాలలో చికిత్స పొంది తన నివాసానికి విచ్చేసిన సందర్భంగా మాశిలామణి వెళ్ళి కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఎమ్మెల్యే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.

## చిన్నపాటి ఉద్యోగి సేవా దృక్పథం



**ముత్తుకూరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త** ముత్తుకూరు మండలంలోని బ్రహ్మదేవిపంచాయతీకి చెందిన ఎస్‌కె శివబాబు పంచాయతి విద్యాశాఖలో క్లస్టర్ రిసోర్స్‌పర్సన్‌గా పనిచేస్తున్నారు.పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజనులకు శుక్ర వారం 60దుప్పట్లు పంపిణీ చేశారు.సర్పంచ్ సుధాకర్,బ్రహ్మదేవి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిప్రసాద్,మైనారిటీ నాయకులు ఎస్‌కె.మస్తాన్ బ్రహ్మదేవి కైలాస నాదేశ్వర సా ్వమి ఆలయ కమిటీ చైర్మన్ కట్టా సుబ్రహ్మణ్యం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదవాడికి సేవ చేయాలను దృక్పథం శివబాబుకుకలగడం చాలా అభినందనీయమన్నా రు.ఉ న్నదాంట్లో ఖర్చు పెట్టాలని భావన శివబాబులో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సాయిప్రసాద్,మండల ము స్లిం మైనారిటీ నాయకులు ఎస్‌కె మస్తాన్,కైలాసనాదేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ సుబ్రహ్మ ణ్యం,గ్రామస్తులు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు 'కాకర్ల' చేయూత




**వింజమూరు,ఫిబ్రవరి17ప్రభాతవార్త:** వింజమూరులోని జిల్లా బాలుర ఉన్నతపాఠశాలలో 98గ్రిగ్ మె మోరియల్ టోర్నమెంట్‌కు హాజరైన 8మండలాల క్రీడాకారులకు కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ భోజన వసతికొరకు చేయూతనందించారు. శుక్రవారం వింజమూరుకు వచ్చిన కాకర్ల సురేష్ ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులతో కలసి క్రీడలను తిలకించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సురేష్ మాట్లాడుతూ క్రీడాకారులు విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొం దించుకొని వారిలోని నైపుణ్యాన్ని వెలికితీయాలన్నారు. విద్యపట్ల నిర్లక్ష్యం వహించకుండా విద్యకు మొదటి ప్రాధాన్యతను కల్పించాలన్నారు. మూడురోజులపాటు.జరిగిన 98వ గ్రిగ్‌మెమోరియల్ టోర్నమెంట్‌కు విచ్చేస్తున్న సుమారు 3500మంది క్రీడాకారులకు ఆటలు ముగిసేవరకు భోజనవసతి తన సొంత నిధులతో కల్పించడం తనకు మహానందంగా ఉందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు అడిగినవెంటనే ఈ కార్యక్రమాన్ని



నిర్వహించేందుకు అవసరమైన నిధులను తనను అడగ్గా వెంటనే సరే అని చెప్పానన్నారు .ట్రస్ట్ ఏర్పాటైనప్పటి నుండి నియోజకవర్గంలోని అనేక మండలాల్లో జరుగుతున్న క్రీడలకు ప్రోత్సాహం అందిస్తూ మెట్టప్రాంతంలోని క్రీడాకారులను వెలికితీసేందుకు ఒక సువర్ణ అవకాశం తమ ట్రస్ట్‌కు లభించిందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ నిరంతరాయంగా సేవా కార్యక్రమాలను నిర్వహి స్తుంటుందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.ప్రభాకర్‌రెడ్డి, పిఇటిలు వెలుగోటి కృష్ణ, తిరుపాలురెడ్డి, మాచర్ల,శ్రీనివాసులు, సందిరెడ్డి మహేష్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశ్వసాయి ఎస్‌ఆర్‌కెలో ఘనంగా సీజన్స్‌డే



**నెల్లూరు,ఫిబ్రవరి17 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్ధానిక విశ్వసాయి ఎస్‌ఆర్‌కే పాఠశాలలో శుక్రవారం సీజన్స్‌డే ను ఘనంగా నిర వ్వహించారు. ఈ కార్యక్రమంల ముఖ్యఅతిధిగా విశ్వసాయి విద్యాసంస్ధల డైరెక్టర్ జి.కృష్ణమోహన్ పాల్గొని మాట్లాడారు. అన్ని రుతువుల్లో వచ్చే మార్పులు, పండే పంటలు, దరించే దుస్తులు, లభ్యమయ్యే ఆహార పదార్ధాలు తదితర వాటిపై విద్యార్ధులకు అవగాహన కల్పిచేందుకు ఈ కార్యక్ర మాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం విద్యార్ధుల తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.రఘురాం , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తీరు అపేక్షనీయం




**కందుకూరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త** పోలీసులను నడిరోడ్డుపై కూర్చోబెట్టిన సైకో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దేశచరిత్రలో నిలిచిపోతారని టిడిపి నేతలు విమర్శించారు.టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు కాన్వాయ్ నిలువరించడంపై ఆగ్రహిస్తూ శుక్రవారం రాత్రి ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆందోళన చేపట్టారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనపర్తిలో నిర్వహించాల్సిన సభను పోలీసులు అడ్డుకోవడంఏమిటని వారు నిరసన తెలిపారు.పైగా పోలీసులే చంద్రబాబును వెల్లనివ్వకుండా రోడ్డుపై బైటాయించడం ఆశ్చర్యకరమని దేశంలో ఎవరూ ఇలా చేయలేదన్నారు.పోలీస్ వ్యవస్ధను జగన్ మోహన్‌రెడ్డి బ్రస్టు పట్టిస్తున్నారని ఆరోపించారు.ఇంతకంటే నిదర్శనం ఎదైనా ఉందా అంటూ వారు ఆందోళన వ్యక్తం చేశారు.చంద్రబాబును 6కిమీమేర రాత్రివేళ నడిపించారని అయినా ఓర్పుతో చట్టాన్ని గౌరవించి బహిరంగసభలో పాల్గొన్నారని ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు.రాష్ట్రంలో సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నతంకాలం ప్రజలు,ప్రతిపక్ష పార్టీలు ఆందోళన చేపట్టడం జరుగుతుందన్నారు.ముఖ్యమంత్రికి భయం ఏర్పడి పోలీసులను అడ్డం పెట్టుకునిరాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి నేతలు ఎన్‌టిఆర్ విగ్రహం వద్దరోడ్డుపై బైటాయించారు.ఈ కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు,ఎస్‌కె.రఫీ,సలాం,చిలకపాటి మధు,మహిళలుపాల్గొన్నారు.